బతుకమ్మ చీరల పంపిణీ

సంగెంలో పంపిణీ చేస్తున్న వైస్ఎంపీపీ స్వరూప, వెంకట్రావ్ దంపతులు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 5 : మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. సంగెం గ్రామంలో వైస్ ఎంపీపీ చీటి స్వరూప, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ దంపతులు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచులు, మహిళలకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘాల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు

మేడిపల్లి, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థులు కే అజయ్, ఈ గిరిధర్ ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు వనపర్తిలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు గురువారం తెలిపారు. కే అజయ్, ఈ గిరిధర్‌లు ఉమ్మడి కరీంనగర్‌లో జిల్లాస్థాయి అండర్-17లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కే అజయ్, ఈ గిరిధర్‌ను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ నిరంజన్, సురేశ్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం

మారుతీనగర్, అక్టోబర్ 5: మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో మెట్‌పల్లి జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు ప్రతిభ చూపారు. స్తంభంపల్లిలో జరిగిన పోటీల్లోని వాలీబాల్ విభాగంలో సత్తాచాటి ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతిని పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పల్లవి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఈటీ మాడవేని ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మేడిపల్లి, అక్టోబర్ 5: కట్లకుంట గ్రామానికి చెందిన సిరికొండ నర్సయ్యకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కట్కం శోభ, సిరికొండ నర్సయ్య, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నూతిపెల్లి భూమయ్య, బీసీ సంఘాల అధ్యక్షుడు బెజ్జారపు అనిల్, నాయకులు మల్లేశం, వెల్డింగ్ భూమయ్య, నాగరాజు, ఉప్పులూటి రాజం, ఉప్పులూటి ఎర్రన్న, ఆవునూరి నర్సయ్య, అజాహరొద్దీన్, బేరన్ మల్లయ్య, చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌తోనే పట్టణాల అభివృద్ధి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల, అక్టోబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 33 వార్డుల్లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.15 కోట్లలో నిర్మించనున్న అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనుల శిలాఫలకాలు, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఆధికార పగ్గాలు చేపట్టిన తర్వాత తెలంగాణలోని అన్ని నగరాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. పట్టణ ప్రగతి నిధులతో పట్టణంలో రహదారుల ఆధునీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం, జాతీయ రహదారి మధ్యలో డివైడర్ల ఏర్పాటు, పచ్చదనం కోసం మొక్కల పెంపకాన్ని చేపట్టామని వివరించారు. జాతీయ రహదారి డివైడర్ల మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని 33 వార్డుల్లో పార్టీలకతీతంగా అన్ని వార్డుల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆరు నెలల్లో నాణ్యమైన రహదారులు నిర్మించి అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని డైమండ్ హోటల్ ఎదురుగా ఉన్న కాలనీ నుంచి వేములవాడ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం, ఇందిరా రోడ్డు నుంచి కూరగాయాల మార్కెట్ వరకు తారు రోడ్డు వేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రహదారుల నిర్మాణంతో ప్రజలు సాఫీగా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తేనే అనుకున్న పనులు జరుగుతాయని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారుతీనగర్ : మెట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

అంగన్‌వాడీ టీచర్ల సంబురాలు

ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై హామీపై కేక్ కట్ చేసి.. పటాకులు కాల్చి హర్షం

కోరుట్ల, అక్టోబర్ 5: పట్టణంలోని కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై గురువారం అంగన్‌వాడీ టీచర్లు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ప్రభుత్వం అంగన్‌వా డీ టీచర్ల సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సామరస్యపూర్వక వాతావరణంలో ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను ఆలకించి జీతాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సాయిశ్వరి పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, హిమగిరి, సుమలత, భాగ్యలక్ష్మి, రాజమణి, రజిత, వకుళ, షమీం సుల్తానా, సునీత, దీప, ఇందిరా, సంధ్యారాణి పాల్గొన్నారు.

మారుతీనగర్, అక్టోబర్ 5 : పట్టణంలోని పాత బస్టాండ్‌లో మెట్‌పల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ అధ్యక్షురాలు సాయిశ్వరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పటాకులు కాల్చి, నృత్యాలు చేశారు. త్వరలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వనున్న పీఆర్సీల్లో అంగన్‌వాడీలను చేర్చుతామని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అంగన్‌వాడీ టీచర్ల జీతాలు, పలు డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సంబరాలు చేసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, సుమ, దీప, సంధ్య, జయ, సునీత, సత్య, అనిత, గంగలక్ష్మి, ఏఐటీయూసీ, సీఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల : కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పరామర్శ

మేడిపల్లి, అక్టోబర్ 5: మేడిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి తండ్రి ఎర్రయ్య ఇటీవల మృతి చెందగా గురువారం బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ చిట్యాల సురేశ్, గ్రామస్తులు ఉన్నారు.

మంత్రి పర్యటనపై ఏర్పాట్ల పరిశీలన

ప్రభుత్వ ఏరియా దవాఖాన అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ దినకర

కోరుట్ల, అక్టోబర్ 5: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ దినకర పరిశీలించారు. కోరుట్లలో నూతనంగా నిర్మించిన వంద పడకల హాస్పిటల్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం రానున్న నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన, సభ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. అయిలాపూర్ రోడ్డులో హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. వంద పడకల హాస్పిటల్ వద్ద భద్రతా ఏర్పాట్లతో పాటు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. డయాలసిస్ సెంటర్, వార్డులను పరిశీలించిన ఆయన, వైద్య సేవలు అందుతున్న తీరుపై సమీక్షించారు. హాస్పిటల్ మెడికల్ సెంటర్ వద్ద రోగుల తాకిడి ఎక్కువగా ఉండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్, అదనంగా మరో కౌంటర్ ఏర్పాటు చేసి మందులు అందించాలని సూచించారు. మంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి పుప్పాల ప్రభాకర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ సునీతారాణి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సత్యనారాయణ, ఏడీఈ నాగ బ్రహ్మచారి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్, జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ చీటి వెంకట్రావు, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఫోర్‌మెన్ బండ రాజవీరు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రెడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

నాయకులను సన్మానిస్తున్న రెడ్డి కులస్తులు

మేడిపల్లి, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో గురువారం రెడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో జిల్లాలోని రెడ్డి కులస్తులు పాల్గొన్నారు. అనంతరం రెడ్డి సంఘ నాయకులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నాడి మనోహర్‌రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల భూమారెడ్డి, రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, రెడ్డి సంఘం మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్‌రెడ్డి, నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, నోముల నర్సింహారెడ్డి, సాయిరెడ్డి, రమేశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.